క్లుప్తంగా

తనిఖీ



వర్ధన్నపేట : సివిల్ సప్లయ్ బియ్యం నిల్వ గోదాంలో(మండల లెవల్ స్టాక్ పాయింట్) ఎంఎల్ఎస్‌లో మంగళవారం బియ్యం నిల్వలు, పంపిణీపై ఆకస్మికంగా విజిలెన్స్ అధికారులు తనఖీ చేపట్టారు. విజిలెన్స్ తహసీల్దార్ లక్ష్మణ్, సీఐ రాజేష్ పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రేషన్ షాపులకు పంపిణీ చేసే రికార్డులు, స్టాక్ పాయింట్‌కు వచ్చే బియ్యం, రవాణా అంశాలను పరిశీలించారు.

రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి-నర్సంపేట ప్రధాన రోడ్డు పనులు మధ్యలో నిలిచి పోయాయని, దీంతో దుమ్ము, ధూళితో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. తక్షణమే రోడ్డు పనులను ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లక్నెపల్లిలో ధర్నా చేపట్టడంతో వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై సుమారు గంటపాటు వాహనాలను నిలిచిపోయాయి. నర్సంపేట ఎస్సై రవి ఘటన స్థలానికి చేరుకోని ఈవిషయాన్ని ఉన్నతాధికారులను నివేదించి సమస్యను పరిష్కరించేలా చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీసాహెబ్, కత్తి కిరణ్, కొరబోయిన కుమారస్వామి, పిండి నరేందర్, బొర్ర దేశింగరావు, పాత్కాల బాబు, మిడిమాలపు రాజేష్, ఎంబాడి శివగణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారీ



నర్సంపేట : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ దార్ల రమాదేవి సూచించారు. ఈ మేరకు పట్టణంలోని 24వ వార్డులోని వీధుల్లో మంగళవారం మున్సిపల్ సిబ్బందిచే దోమల మందు పిచికారీ చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అనిల్‌తేజ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

జెండా గద్దె కూల్చివేత

వర్ధన్నపేట : ఎలాంటి అనుమతి లేకుండా వర్ధన్నపేట ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెను నిర్మించారని మంగళవారం అధికారులు దానిని కూల్చారు. డీపీఈఓ పరిమళ, డిప్యూటీ ఆర్ఎం కృపాకర్‌రెడ్డి, డీఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన ఎంపీటీసీలు



సంగెం : తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.రాజ్‌కుమార్‌ను ఎంపీటీసీలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నర్సింహస్వామి, మల్లయ్య, నాయకులు కొనకటి మొగిలి, నరేష్, యుగేందర్, శ్రీనివాస్, మన్సూర్ అలీ, దోపతి సమ్మయ్య, సట్ల రాజు, పెంతల అనిల్, పురుషోత్తం, మోహన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి



చెన్నారావుపేట : ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సిద్దార్థ స్కూల్ ఆవరణలో హరితహారంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటారు.

రోటరీ క్లబ్ చేయూత



నర్సంపేట : చెన్నారావుపేట మండలం బాపునగర్‌కు చెందిన మంతెన సన్ని పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్ ఎన్ఐటీలో సీటు సాధించాడు. కళాశాలలో చేరేందుకు కనీస వసతి, ప్రయాణ ఖర్చులు లేక విద్యార్థి ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో రోటరీ క్లబ్ నర్సంపేట ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం విద్యార్థికి రూ.20వేలు అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఇరుకు కోటీశ్వర్‌రావు, క్లబ్ ప్రెసిడెంట్ బాదం రంజిత్ కుమార్, సెక్రటరీ విభూతి శివకుమార్, రోటరీ సభ్యులు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, గండు నవీన్, శ్రీరామ్‌కిరణ్, మాధవ్, కోమండ్ల భూపాల్‌రావు, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

● ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నెక్కొండ: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు పిట్టల శ్రీకాంత్, దొమ్మడి అశోక్, చుక్క మల్లేష్, కొమ్మాలు, కీర్తి రాజశేఖర్, రాజ్‌కుమార్‌లకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే స్వాగతించారు. మండలంలోని రెడ్లవాడలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంగని సూరయ్య, కొమ్ము రమేష్‌యాదవ్, జలగం సంపత్ రావు, వంశీకృష్ణ, కొమ్మాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండల కేంద్రానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. సుకినె రాజేశ్వర్‌రావు, మేరుగు రాంబాబు, ప్రశాంత్, తొగరు వెంకన్న, మోర్తాల రాజు, సుధాకర్, నాగరాజు, కొంరయ్య, అక్బర్‌పాష, రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండి: కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీనివాస్

గృహలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలి



నర్సంపేట: దరఖాస్తులు స్వీకరిస్తున్న రజని



ఖానాపురం: బారులుదీరిన దరఖాస్తుదారులు

నర్సంపేట : లబ్ధిదారులు గృహలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజని అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో గృహలక్ష్మి కౌంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జీఓ నంబర్ 25 ప్రకారం ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు ఉన్న ఆర్‌సీసీ స్లాబ్ ఇల్లు లేని వారు, జీఓ నంబర్ 59(మార్కెట్ ధరపై ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ) ద్వారా లబ్ధిపొందని వారు అర్హులన్నారు. కుటుంబ మహిళ పేరుతో గృహలక్ష్మి పథకం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు తేదీని పొడిగించాలి

వర్ధన్నపేట : గృహలక్ష్మి దరఖాస్తు తేదీని ఈ నెల 10వ తేదీగా ప్రకటించడం వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దరఖాస్తు తేదీని పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాయబ్ తహసీల్దార్ పవన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్, కొండేటి బాలకృష్ణ, బిర్రు చంద్రయ్య, దుబ్బ యాకయ్య, దిలీప్, శ్రీనివాస్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

దరఖాస్తుదారుల బారులు

ఖానాపురం /వర్ధన్నపేట : గృహలక్ష్మి పథకం దరఖాస్తుకు కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు విధించడంతో లబ్ధిదారులు ఖానాపురం తహసీల్దార్ కార్యాలయం, వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయాల ఎదుట మంగళవారం బారులుదీరారు. ఇదే అదనుగా మున్సిపల్‌లో లబ్ధిదారులకు సంబంధించిన ఇంటి, నల్లా పన్నులు చెల్లిస్తేనే దరఖాస్తులు తీసుకుంటామని ముడి పెట్టారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలి ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్‌యూ జిల్లా కన్వీనర్ కొమ్ముక రవి, యూఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సమ్మెట వర్షన్ అన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు చింతం సిద్ధు, స్వప్న, రజిత, ప్రమోద్, ప్రశాంత్, భూషణ్, రవీందర్, చరణ్‌తేజా, వినయ్‌కుమార్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో జాతీయ జెండాల విక్రయం



జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న సిబ్బంది

నర్సంపేట : ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా అన్ని తపాలా కార్యాలయాల్లో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు నర్సంపేట పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేష్ తెలిపారు. ఈ మేరకు తపాలా కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండాల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సంపేట పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాల్లో రూ.25 విలువ గల జాతీయ జెండాలను అందుబాటులో ఉన్నాయని తెలిపారు.నర్సంపేట పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పోస్టు మాస్టర్ దార్ల రాజేందర్, పోస్టల్ అసిస్టెంట్లు రాజన్, మెయిల్ ఓవర్సీస్ అశోక్, వీరభద్రయ్య, రత్నాకర్, శ్రీకాంత్, రవి, ప్రానేష్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మాట్లాడుతున్న అజయ్‌సింగ్

సంగెం : ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉంటే ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని వరల్డ్ ఉమెన్ బ్యాంకింగ్ అధికారి అజయ్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ అనిల్ అధ్యక్షతన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా బ్యాంకు ఖాతాలు కలిగి ఉండాలన్నారు. ప్రతి ఖాతాదారు కేంద్ర ప్రభుత్వం అందించే ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన వార్షిక ప్రీమియం రూ. 436లు, ప్రధాన మంత్రి జీవన్ సురక్ష బీమా యోజనకు రూ.20లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.అపరిచిత వ్యక్తులకు ఖాతా వివరాలు, ఓటీపీ తెలియజేయవద్దన్నారు. ఏమైనా సందేహాలుంటే బ్రాంచి మేనేజర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి బాబు, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, నర్సింహస్వామి, సర్పంచ్ ప్రభాకర్, లీడ్ బ్యాంకు కౌన్సిలర్ భాస్కరాచారి, ఏపీఎం కిషన్, సీసీలు సురేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులు ఎత్తివేయాలి

నర్సంపేట : నెక్కొండ మండల కేంద్రంలోని సర్వే నంబర్ 436లో గల నాలుగు ఎకరాల 38గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అనుభవిస్తున్న యాదవరెడ్డి పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, అక్రమ కేసులు బనాయిస్తున్న నెక్కొండ పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భూక్యా సమ్మయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను స్వేచ్ఛగా ఆక్రమించుకుంటున్న రియల్ ఎస్టేట్ భూ కబ్జాదారులకు ప్రభుత్వం, అధికార యంత్రాంగం అండదండలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, ముంజాల సాయిలు, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రొసీడింగ్ కాపీ అందజేత



పర్వతగిరి : మండలంలోని చింతనెక్కొండలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముదిరాజ్ కులస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేను ముదిరాజ్ కులస్తులు శాలువాతో సత్కరించారు.

నాగేంద్రస్వామి మహిమ అంటూ వీడియో వైరల్

గీసుకొండ : మండలంలోని ఊకల్‌హవేలిలోగల ప్రసిద్ధ నాగేంద్ర సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నాగేంద్రస్వామి మహిమ అంటూ అర్చకులు తీసిన వీడియో నెట్టింట్లో వైరల్ అయింది. మంగళవారం అర్చకులు పూజలు చేస్తుండగా పుట్టపై అలంకరించిన పొడవాటి పూల దండను బొరియలోకి పాము లాక్కుని వెళ్లినట్లు వీడియో(ఇందులో పాము కనపడదు.. బొరియలోకి దండను లాక్కుని వెళ్లే దృశ్యం ఉంది) చిత్రీకరించారు. దీంతో విషయం తెలుసుకున్న స్థానిక భక్తులు ఆలయాన్ని సందర్శించి మొక్కుకున్నారు.

ఉద్యమ కెరటం గద్దర్

నెక్కొండ : తుదిశ్వాస వరకు ప్రజా ఉద్యమంలో గద్దర్ వేగుచుక్కలా వెలుగొందారని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి అన్నారు. ఈ మేరకు మంగళవారం అంబేడ్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గద్దర్ సంతాప సభలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన గళాన్ని, కలాన్ని సంధించిన ఉద్యమ కెరటం గద్దర్ అని కొనియాడారు. అలాగే మండలంలోని రెడ్లవాడ గ్రామంలో సోమవారం రాత్రి సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి గద్దర్‌కు ఘన నివాళులర్పించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కాల్వ నందిని జిల్లా స్థాయి యోగా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. మిగతా విద్యార్థులు సైతం ఉత్తమ ప్రతిభ కనబరచగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నందినిని హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

గిరిజన, మైనార్టీలకు అన్యాయం

నర్సంపేట : తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నమ్మబలికి బడుగు బలహీన వర్గాల ప్రజలందరి ఓట్లు దండుకున్నాక వంచన చేసిన ప్రభుత్వంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలో మంగళవారం మన ఇంటికి..మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తల్లిపాల వారోత్సవాలు

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య మాట్లాడారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

సంగెం : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ యువసేన నాయకుడు చాతళ్ల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని నార్లవాయి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా దామెర మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3వ వారంలో నిర్వహించ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలని కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట సర్పంచ్ ఉప్పరి లక్ష్మి భర్త వెంకటేశ్వర్లు అప్పుల బాధతో సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా వెంకటేశ్వర్లు మృతదేహంపై మంగళవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.లక్ష ఆర్థికసాయం అందించారు.

మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన సలేంద్ర రమణాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం రూ.5,500లు సాయం అందించారు. అలాగే మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన కనకమల్లును దొంతి మాధవరెడ్డి ఆస్పత్రికి వెళ్లి మంగళవారం పరామర్శించారు.

పరామర్శ

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 20వ వార్డుకు చెందిన తొటి భాస్కర్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. భాస్కర్ మృతదేహంపై ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.



చెన్నారావుపేట: సాయం చేస్తున్న నాయకులు

ఆర్‌వీఆర్‌కు..

సంగెం : మండలంలోని గాంధీనగర్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రావిపాటి వెంకటేశ్వర్ రావును వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల వెంకటేశ్వర్ రావు తల్లి నాగేంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. కాగా నాగేంద్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

'విలీన' హామీ అమలు

చెన్నారావుపేట : కూతవేటు దూరంలో ఉన్న చెన్నారావుపేట మండలంలోని పాత మగ్దుంపురం గ్రామాన్ని విలీనం చేస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇచ్చిన హామీ నేటికి నెరవేర లేదని ఈ నెల 6న సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో అసెంబ్లీ సమావేశాలకు వెళ్లిన ఎమ్మెల్యే ఎట్టకేలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాడు. పాత మగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో కొనసాగించడానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు సీఎం కేసీఆర్ ఒప్పుకోవడంతో సీఎంఓ నుంచి రెవెన్యూ శాఖకు ఆదేశాలు జారీ అయ్యాయి. కాగా మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయం వద్ద మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నర్సంపేట మండలంలో విలీనమైన పాత మగ్దుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట మండలంలో కలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలకు నాయకులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, వైస్ చైర్మన్ చింతకింది వంశీ, నాయకులు మహేందర్‌రెడ్డి, సుంకరి సాంబయ్య, బషీర్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

క్రైం కార్నర్

కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన గుడి లక్ష్మారెడ్డి(56) రెండేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. కాగా లక్ష్మారెడ్డి కడుపునొప్పి భరించలేక గ్రామ శివారులోని బండకుంట వద్ద సోమవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కుమారుడు గుడి రాజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. కాగా గుడి లక్ష్మారెడ్డితోపాటు ఇటీవల మృతిచెందిన ముద్రబోయిన శాంత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..

దుగ్గొండి : ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని మల్లంపల్లిలో మంగళవారం సాయంత్రం జరిగింది. నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన ద్యాగల శ్రీకాంత్(25) మల్లంపల్లి మీదుగా నల్లబెల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఇదే క్రమంలో నర్సంపేట నుంచి నల్లబెల్లి మీదుగా మల్లంపల్లి వైపు వస్తున్న ఇటుక ట్రాక్టర్ తొల్లవాగు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి బంధువు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముత్తోజిపేట గ్రామానికి చెందిన గీసపాక సురేందర్ (31) స్థానిక 365 జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఈనెల 3వ తేదీన వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్‌కు రైలులో వెళ్తున్నాడు. ఈక్రమంలో అలేరు-భువనగిరి మధ్యలో ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతడిని హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని రైతుకు గాయాలు

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణానికి చెందిన రైతు తుమ్మల చేరాలు వ్యవసాయ పనికి వెళ్లి సోమవారం రాత్రి ఇంటికి తిరిగి వస్తున్నాడు. కాగా రైస్ మిల్లు సమీపంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై వెనక నుంచి ఓ గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో గాయపడ్డాడు. వెంటనే స్థానికులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని వాహనం కోసం గాలిస్తున్నారు.

బదిలీ, పదోన్నతులు చేపట్టాలి

● టీపీయూఎస్, యూఎస్‌పీసీ, డీటీఎఫ్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



చెన్నారావుపేట: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు



పర్వతగిరి: వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యూఎస్‌పీసీ నాయకులు, ఉపాధ్యాయులు

చెన్నారావుపేట : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీపీయూఎస్ ఆధ్వర్యంలో హనుమకొండలోని ఏకశిల పార్క్ వద్ద ఈ నెల 10న చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉప్పరపల్లి హైస్కూల్‌లో మంగళవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని, పండితుల, పీఈటీల ఉన్నతీకరణ, పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ ఏరియర్స్ బిల్లులు, జీపీఎఫ్, టీఎస్ఎల్ఐ రుణాలు చెల్లించాలన్నారు. అలాగే పీఆర్సీ కమిటీ వేయాలని, 317 జీఓ ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలో అవకాశం కల్పించాలన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తంగెళ్లపల్లి రమణయ్య, రమణారావు, ఎల్లయ్య, రవికుమార్, మహిళా కార్యదర్శి జయశ్రీ ఉన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి : ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నిర్వహించ తలపెట్టిన మహాధర్నా వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించి, మాట్లాడారు. ఉపాధ్యాయల సమస్యల పరిష్కారానికి ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రాల్లో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా, ర్యాలీ కార్యక్రమాలకు ఉపాధ్యాయ సంఘాలకు అతీతంగా పాల్గొనాలన్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు పాక శ్రీనివాస్, మహంకాళి రామస్వామి, నాగేశ్వర్‌రావు, రమేష్, శ్రీనివాస్, శ్రీధర్‌గౌడ్, చంద్రమౌళి, ఎల్ల రాజు, బైరి తిరుపతి, ఉన్నత పాఠశాల హెచ్ఎం జలీల్, ప్రసన్నలక్ష్మి, ఇందిరా, నిర్మల, భాస్కర్, పద్మ, ఉషశ్రీ, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతి, నియామకాలు చేపట్టాలని డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో మహాధర్నా వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెల 12న జిల్లాలో ర్యాలీలు, ధర్నాలు, సెప్టెంబర్ 1న హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ మంగ్య నాయక్, హెచ్ఎంలు వజ్రం, శ్రీధర్, డీటీఎఫ్, యూటీఎఫ్ సంఘాల బాధ్యులు కొర్ర రమేష్, వేములపల్లి రామ్మోహన్‌రావు, సోమలక్ష్మి, రవీందర్, రఫీ, రవికుమార్, సీతారాములు, రాందాస్, విజయ, శశికుమార్, నాయుడు పాల్గొన్నారు.

కార్మిక మహాధర్నాను జయప్రదం చేయాలి



నెక్కొండ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టనున్న కార్మిక మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి, మాట్లాడారు. మహాపడావ్ పిలుపులో భాగంగా ఈ నెల 9, 10 తేదీల్లో కార్మిక సంఘాలు దేశ వ్యాప్త మహా ధర్నాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎల్లస్వామి, ఐలయ్య, శ్రీలత, యాకయ్య, రజిత, సావిత్రి, వీరయ్య, వెంకటలక్ష్మి, రేణుక, బుచ్చయ్య, రవళి, కవిత, వెంకటమ్మ, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.